T/AP/2024/0929/688/1180




# INB TIMES

తెలుగు దినపత్రిక

Telugu Daily News Paper




ప్రచురణ: , తెలంగాణ సంపుటి : 03 సంచిక : 48 ఎడిటర్ : జి.రాజేష్ బుధవారం 13 మే 2026 పేజీలు : 6 వెల రూ. 4.00



# అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ

## ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
## ఎన్‌డి ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక





గౌహతి,ఐఎన్‌బిటైమ్స్

అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమం త్రులు హాజరయ్యారు.హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి,

# బీసీ విద్యా సంస్థల్లో విప్లవాత్మక మార్పులు



- ప్రభుత్వం ప్రోత్సాహంతో టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు
- 2027 నాటికి మరింత మెరుగైన ఫలితాలే లక్ష్యం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

రాష్ట్రంలో బీసీ సంక్షేమ విద్యాసంస్థలు నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలతో ఆదర్శంగా నిలుస్తున్నాయని బీసీ సంక్షేమం, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత ౘ జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బీసీ వర్గాలకు మాత్రమే కాకుండా సమాజానికే ఆదర్శం నిలిచారని కొనియాడారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 2025-26 విద్యా

- మిగతా 2లో

# జగన్‌వి నీతి మాలిన రాజకీయాలు

- అభివృద్ధి అంటే గిట్టని వైసిపి నేత
- అమరావతిని చూసి ఓర్వలేక మావిగన్ జపం
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



# కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

- దశలవారిగా 1275 ఖాళీల భర్తీ
- పారిశ్రామిక ప్రాంతాల్లో ఇడస్ట్రీల భాగస్వామ్యం
- అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత



అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ పనితీరుపై అనిత సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక పక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని

మిగతా 2లో



2లో

# పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

- చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది
- మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవ జపాన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్



# రోగుల ప్రాణాలను కాపాడే యోధులు.. నర్సులు

- సేవలో మానవత్వం... నర్సింగ్ వృత్తి గొప్పతనం
- సంతృప్తికర వైద్య సేవల్లో నర్సుల పాత్ర కీలకం
- వనరుల సద్వినియోగంతో ప్రైవేటుగా దీటుగా జీజీహెచ్ సేవలు
- త్వరలో అన్ని సమస్యలకూ పరిష్కారం
- ఎంపీ కేశినేని శివనాథ్

మిగతా 2లో

# తమిళనాట బ్యానర్లు ఫ్లెక్సీలు బ్యాన్

2లో

- ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి వేడుకలు జరపకూడద
- ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు
- అభిమానులకు సిఎం విజయ్ ఆదేశం



# నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత



పేపర్ లీకేజ్‌పై సమగ్ర విచారణ చేపట్టాలి

ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్

నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం

2లో

# సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ప్రవేశాలు ప్రారంభం

**- 33 హాస్టళ్లకు ఔత్సాహిక విద్యార్థుల**
**-నుంచి దరఖాస్తులు ఆహ్వానం**
**- జిల్లా ఎస్‌సీ సంక్షేమం, సాధికారిత - అధికారి కేఎల్ హర్షిత**

విజయవాడ,మే12జిల్లాలోని 33 సాంఘిక సంక్షేమ బాలురు, బాలికల వసతి గృహాల్లో 2026–27 విద్యా సంవత్సరానికిగాను మూడో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థుల ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్‌సీ సంక్షేమం, సాధికారిత అధికారి కేఎల్ హర్షిత మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. అదేవిధంగా ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, డిఎ÷–లొమా, ఫార్మసీ , మెడికల్, పీజీ, నర్సింగ్, పారామెడికల్ కోర్సులలో చదువుకొనే విద్యార్థులు పోస్టు మెట్రిక్ హాస్టళ్లలో ప్రవేశాలకు గాను ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, ఓబీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రి మెట్రిక్‌కు సంబంధించి బాలురుకు 10, బాలికలకు 11 వసతి గృహాలు ఉన్నాయని, పోస్టు మెట్రిక్‌కు సంబంధించి బాలురుకు 6, బాలికలకు 6 వసతి గృహాలు ఉన్నట్లు తెలిపారు. విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో 9, నందిగామ పరిధిలో 13, తిరువూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 11 హాస్టళ్లు ఉన్నట్లు తెలిపారు. ప్రతి హాస్టల్ నందు 100 మందికి ప్రవేశం ఉంటుందని.. ఎస్‌సీలకు 70 శాతం, మిగిలిన వారికి 30 శాతం కేటాయించడం జరుగుతుందన్నారు. సాంఘిక సంక్షేమ గృహాలను ప్రభుత్వం ఆధునికీకరించిందని, ఆర్‌వో ప్లాంట్ల ద్వారా శుభ్రమైన తాగునీరు, మెనూ ప్రకారం పౌష్టికాహారం వంటివాటితో పాటు సీసీ కెమెరాలతో భద్రతా ఏర్పాట్లు ఉన్నాయన్నారు. కాస్మెటిక్స్ ఛార్జీలు, వివిధ రకాల వస్తువులు, క్రీడా సామగ్రి వంటివాటిని ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు ట్యూటర్లు కూడా అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థులు తమ గ్రామంలోని స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ద్వారా లేదా నేరుగా దగ్గర్లోని హాస్టల్ వార్డెన్ / సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ద్వారా



దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి సమాచారానికి విజయవాడ, తిరువూరు, నందిగామ డివిజన్ల సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారుల కార్యాలయాలు, మండలంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ వాడ్గ÷న్ కార్యాలయం, విజయవాడ పటమ టలోని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయాన్ని సందర్శించవచ్చన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల లోపు 87907 52259, 94925 83600 నంబర్లకు ఫోన్ చేసి కూడా సమాచారం పొందవచ్చని ఎస్‌సీ సంక్షేమం, సాధికారిత అధికారి కేఎల్ హర్షిత తెలిపారు.

## బీసీ విద్యా సంస్థల్లో విప్లవాత్మక మార్పులు

సంబంధించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎంజేపీ గురుకులాలు, బీసీ వసతి గృహాల విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు బీసీ హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా ఉండేదన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.110 కోట్ల డైట్ బిల్లులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విడుదల చేసిందన్నారు. విద్యార్థులతో సన్నబియ్యంతో కూడిన భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, మస్కిటో మెష్‌లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. సీఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్, ప్రభుత్వ నిధులతో హాస్టళ్లలో మరమ్మతులు చేపడుతున్నామన్నారు. కొత్తగా 1500 మరుగుదొడ్ల నిర్మిస్తున్నామన్నారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనం కోసం కుక్ లు, కామీలు నియమించామన్నారు. హాస్టళ్లలో పారిశుధ్యం మెరుగు కోసం త్వరలో 1291 మంది పారిశుధ్య సిబ్బందిని నియమించనున్నామని తెలిపారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలన్న ఉద్దేశంతో త్వరలో స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. వంట గదుల సామగ్రి కోసం రూ.18 కోట్ల నిధులు ఖర్చు చేశామన్నారు. ఎంజేపీ గురుకులాల శాశ్వత భవనాల నిర్మాణానికి రూ.500 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.


## నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత

హైదరాబాద్,మే12 దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్ట్ ఏజెన్సీ, సెంట్రల్ ఎడ్యుకేషన్ మినిస్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు. నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు. దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై సమాధానం చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంపీ చామల కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రోగుల ప్రాణాలను కాపాడే యోధులు... నర్సులు

విజయవాడ,మే12:రోగుల ప్రాణాలను కాపాడటంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని.. వైద్యులతో సమానంగా నర్సులు కూడా అహర్నిశలు కష్టపడుతూ రోగులకు ధైర్యం, భరోసా కల్పిస్తూ చక్కని చిరునవ్వుతో ఆత్మీయతతో రోగాన్ని దూరం చేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడలోని న్యూ జీజీహెచ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఎ÷–లోరెన్స్ నైటింగేల్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రజల ఆరోగ్యరక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.రిటైర్డ్ నర్సింగ్ సూపరింటెండెంట్ జి.అక్కమ్మ రూ. 50 వేలు అందించగా.. మరో లక్షా యాభైవేలు నర్సింగ్ అసోసియేషన్ ద్వారా సమకూర్చి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.÷ార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూనే జీజీహెచ్ ద్వారా అందించే వైద్య సేవల్లో 80 శాతానికి పైగా సంతృప్తి స్థాయి నమోదుకావడంలో నర్సుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

## తమిళనాట బ్యానర్లు ఫ్లెక్సీలు బ్యాన్



చెన్నై,మే12 తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) శ్రేణులకు ఆ పార్టీ అధిష్టానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పార్టీని స్థాపించామని తెలిపిన టీవీకే, ప్రజలు ఇబ్బంది పడే పనులకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి ఎన్. ఆనంద్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. నాయకుల పుట్టినరోజులు లేదా కుటుంబ వేడుకల సందర్భాల్లో వీధులు, బహిరంగ ప్రదేశాలు, జనసముహాం ఉన్న చోట లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని పార్టీ కార్యకర్తలను ఆదేశించింది. అంతేగాకుండా.. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి వేడుకలు జరపకూడదని, ఒకవేళ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజయ్ నిర్ణయించినట్లు పార్టీ ప్రకటించింది. ప్రజలు మనపై ఎంతో నమ్మకం ఉంచారని, ఆ నమ్మకాన్ని కాపాడుకుంటూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని కార్యకర్తలకు సూచించింది. తమిళనాడు అభివృద్ధి కోసం పయనిస్తున్న తరుణంలో, ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని ఈ ప్రకటన ద్వారా టీవీకే గట్టి హెచ్చరిక జారీ చేసింది.

## జగన్‌వి నీతి మాలిన రాజకీయాలు



మచిలీపట్నం,మే12 మూడు రాజధానుల వ్యవహారం ముగిసినా ..ఇప్పుడు మావిగన్ పేరుతో జగన్ విన్యాసాలు చేస్తున్నారని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక జగన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. మంగళవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గుడి చూపు రాష్ట్రంపై పడకూడదని నాడు ఆయన తండ్రే తరిమేశారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివేతతో జగన్ రెడ్డి రాష్ట్రంపై తన దుర్మార్గాలకు శ్రీకారం చుట్టారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల పేరుతో అధికారంలో ఉన్న ఐదేళ్లు అరాచకం సృష్టించారని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహించారు. భూములిచ్చిన రైతన్నలను పోలీసుల లాఠీలతో కొట్టించి, బూటు కాళ్లతో తన్నించారని విమర్శించారు. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసినోళ్లు కూడా నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని క్విడ్ ప్రో కో ద్వారా ప్రజల ఆస్తులను దోచారని మండిపడ్డారు. ఐదేళ్లు అడ్డగోలుగా దోచుకుని అమరావతి నిర్మాణంపై నిందలేయడం సిగ్గుచేటని అన్నారు. మావిగన్ అంటూ ఇప్పుడు మాట్లాడే వైసీపీ నేతలు.. గత ఐదేళ్లు ఏం చేశారు..? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డికి భజన చేయడం తప్ప వైసీపీ నేతలు సొంత బుర్రలు వాడటం మానేశారని సెటైర్లు గుప్పించారు.ద

## అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ



అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

## కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు




హోంమంత్రి అనిత సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వ హించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్ పొడిగింపులకు ÷ర్‌సేఫ్టీ సర్టిఫికె ట్లు తప్పనిసరి చేయాలని సూచిం చారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్ర ణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లలో ÷ర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమూనాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవలతో సమన్వయం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

## పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

హైదరాబాద్,మే12 తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు. 'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తివంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు

ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ మే 12:
పట్టణంలోని పలు ఆలయాల్లో హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు, స్థానిక రథం బజార్ దాసాంజనేయ స్వామి దేవాలయంలో అర్చక స్వాముల దివి రత్నమాచార్యులు ఆధ్వర్యంలో పంచామృతాలు, సుగంధద్రవ్యాలతో తిరువంజనం, అష్టోత్తర సహస్రనామ లక్షమల్లలార్చన పూజలుజరిగాయి,వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ చక్ర మందిరంలో ఆంజనేయ స్వామి వారికి విశేషాలు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మామిడిపళ్ళతో అష్టోత్తర సహస్రనామం పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు,
అయ్యప్ప స్వామి దేవాలయ ప్రారంభంలో
స్థానిక రామలింగేశ్వర నగర్ శ్రీ సాయి అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలోని షిరిడి సాయి అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలోని ఆంజనేయ స్వామి వారికి వేద మంత్రోచ్ఛారణ నడుమ అభిషేకాలు విశేష అర్చనలు పూజలు జరిగాయి.. ఆలయాల వద్ద భక్తులు బారులు తీరిస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు
పల్లగిరి గుట్టపై పల్లగిరి గట్టుపై వేంచేసి ఉన్న అభయ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలోహను మజ్జయంతి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఆంజనేయ స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన మంగళవారం పర్వదినాన పల్లగిరి గట్టుపై గల అభయ వీరాంజనేయ స్వామి ఆలయం, అడవి రావులపాడు,కే కంచ్రిగ అగ్రహారం దాసాంజనేయ స్వామి, మాగల్లు భక్తాంజనేయ స్వామి, చందాపురం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాల్లో తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయా ఆలయాల్లో స్వామి వారికి సుప్రభాత సేవ అష్టోత్తర శత కలశ పంచామృత అభిషేకాలు, తమలపాకులు అరటి పళ్ళు మామిడి పళ్ళు పూలతో విశేష అర్చనలు, లక్ష మల్లెల అర్చన, మూలమంత్ర హోమాది క్రతువులు పూర్ణాహుతి పూజలు వేదోక్తంగా జరిగాయి..




ఆంజనేయస్వామి ఆలయాలు స్వామివారి నామస్మరణతో మారుమోగాయి.. పలు గ్రామాలలోని ఆలయాల్లో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.. గ్రామాలు జై భజరంగబలి జైశ్రీరామ్ జై హనుమాన్ సంకీర్తనతో మారుమోగాయి.. కమిటీ సభ్యుల పర్యవేక్షణలో వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది

## హనుమాన్ జయంతి ఉత్సవాలు వడ్డేపల్లి రాజేశ్వరరావు



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 12
పవనపుత్ర శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు హనుమాన్ ఆలయాలను రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు.
ఈ సందర్భంగా రామభక్త హనుమాన్ స్వామివారి దివ్యదర్శనం చేసుకొని ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు భక్తులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, హనుమంతుడు భక్తి, శక్తి, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. శ్రీరాముడిపై హనుమంతుడికి ఉన్న అచంచల భక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. యువత ధర్మ పరిరక్షణ, దేశభక్తి, సేవా తత్వంతో ముందుకు సాగాలని సూచించారు. హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆంజనేయ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## గ్రామ, మండల స్థాయిలో కిషోర బాలికలకు అవగాహన కల్పించినప్పుడే కిషోరి వికాసం లక్ష్యం నెరవేరుతుంది



ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ మే 12 :
నందిగామ ప్రాజెక్టు పరిధిలో కేత వీరుని పాడు, రామిరెడ్డిపల్లి గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ నందు బాల్య వివాహాలు, లైంగిక దాడులు,వేధింపులపై గ్రామ, మండల స్థాయిలో కిషోర బాలికలకు అవగాహన కల్పించినప్పుడే కిషోరి వికాసం లక్ష్యం నెరవేరుతుందనే అభిప్రాయాన్ని ఎన్టీఆర్ జిల్లా లీగల్ కం ప్రొబిషన్ ఆఫీసర్ కట్టా కిరణ్ వ్యక్తం చేశారు. కిషోరి వికాసం ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమం, కేత వీరుని పాడు,రామిరెడ్డిపల్లి లో గ్రామం అంగన్వాడి కేంద్రాలలో బాల బాలికలకు జిల్లా లీగల్ కం ప్రొవిషన్ అధికారికే కిరణ్ కుమార్ ఖుషుం నాగమల్లేశ్వరి ఎలిజిబెత్లు .. బాలికలకు శక్తి, బాలురులకు యువ గ్రూప్ విడివిడిగా వారికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు,విద్య యొక్క ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, లైంగిక పునరుద్దీ కార్యక్రమంనకు, పోక్స్ చట్టం, బాల్య వివాహాలు, జీవన ఉపాధి, అవకాశాలు, కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకట రావమ్మా తారాబి,అంగన్వాడీ టీచర్స్ వరమ్మ, కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, బాల బాలికలు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులకు అందిన గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్, మెడల్





ఐ ఎన్ బి టైమ్స్, వరదయ్య పాలెం :"హల్లెల్
మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన శుభసందర్భముగా ఏప్రిల్ 8, 2026 న విజయవాడలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ప్రాంగణంలో 'అచీవర్స్ మీట్' (అచీవర్స్ మీట్ ) నిర్వహించబడింది. ఫిబ్రవరి 2, 2026న హైదరాబాదులో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆద్వర్యం జరిగినది . ఈ బృహత్తర కార్యక్రమంలో 22 దేశాల నుండి 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొన్నారు. అందులో కీబోర్డ్ వాయించుటలో
ప్రతిభను చూపిన 777 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ప్రతిభావంతులకు ఈ స్కూలు వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి విజయవాడలో స్వయంగా సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు. గతంలో ఎలియాజర్ పల్లిపట్టు విద్యారంగంలో తాను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో పాల్గొని సర్టిఫికెట్ సాధించాడు. ఇలా ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులకు గిన్నీస్ సర్టిఫికెట్స్ రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మన గ్రామానికి చెందిన ఎలియాజర్ పల్లిపట్టు కుమారుడు జెరుబ్బాబెల్ పల్లిపట్టు పాల్గొని, గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించాడు. వీరు మన గ్రామానికి చెందిన నైస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 4వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం గ్రామ పెద్దలు అభినందించారు.

## జేఎన్టీయూలో "విద్యా వారోత్సవాలు"2026




ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 12
ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమం కింద 'విద్యా వారోత్సవాలు–2026'లో భాగంగా, జేఎన్టీయూహెచ్ క్యాంపస్ సమీపంలో నివసించే పాఠశాల విద్యార్థులకు జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయ పరీక్షల డైరెక్టరేట్ ఉచిత నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. విశ్వవిద్యాలయ పరీక్షలకు ఉపయోగించే జవాబు పత్రాలలోని జవాబులు రాయని పేజీలను నోట్‌బుక్‌లుగా మార్చడం ద్వారా కాగితం వాడకాన్ని ఆదా చేయడంతో పాటు, స్టేషనరీ యొక్క మరింత ప్రయోజనాన్ని పెంచుతున్నారు. జేఎన్టీయూహెచ్ వైస్–ఛాన్సలర్ డా. టి. కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు, విశ్వవిద్యాలయ పరీక్షల డైరెక్టర్ డా. జి. కృష్ణ మోహన రావు, పరీక్షల కంట్రోలర్ డా. కె. భాస్కర్, యూసీఈఎస్‌టీహెచ్ ప్రిన్సిపాల్ డా. జి. వి. నరసింహ రెడ్డి, వైస్–ప్రిన్సిపాల్ డా. ఎ. రఘు రామ్ , ఇతర పరీక్షల శాఖ అధికారుల సమక్షంలో మంగళవారం ఉచిత నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హనుమాన్ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలి దేవినేని ఉమా




ఐ ఎన్ బి టైమ్స్ విజయవాడ రూరల్ (గొల్లపూడి) మే12:శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామ హేశ్వరరావు గొల్లపూడిలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉమా కి స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అర్చనలు, తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, హనుమాన్ స్వామి భక్తి, ధైర్యం, సేవా తత్వానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. సమాజంలో ధర్మం, న్యాయం, సనాతన విలువలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. అలాగే యువత హనుమంతుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## 1,20,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేత



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 12కూకట్పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్ కి చెందిన 1) జంగం ప్రశాంత్ నా/శీ బిక్షపతి కి 60,000 రూపాయల చెక్కు,2) మూసాపేట్ డివిజన్ కి చెందిన తల్లారి మమత ఎ/శీ సురేష్ కి 60,000/-చెక్కులు మంజూరైనవి. ఇట్టి చెక్కులు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ ఉ కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,20,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మంగళవారం రోజున కూకట్పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, విటల్ రెడ్డి ,కనకయ్య ,అస్లాం ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు....

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా భరత్ నగర్ లో పర్యటించిన జోనల్ కమిషనర్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మే 12మంగళవారం ఉదయం కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ సర్కిల్ భరత్ నగర్ కాలనీ లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన , జోనల్ కమిషనర్ మాయన్ సింగ్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కాలని సంక్షేమ సంఘం , కమిటీ సభ్యులు,కాలని వాసుల, వాకర్ అసోసియేషన్ సభ్యుల మధ్య మంచి కార్యక్రమము జరిగింది. కాలని , పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలని వాసులు పాల్గొన్నారు. ముక్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక లో బాగంగా శానిటేషన్, రోడ్లు, గార్బేజ్ లిఫ్టింగ్ లాంటి సమస్యలపై చర్చించి తగ్గు చర్యలు తీసుకోవాలని కోరుతూ అలాగే కాలని లోని రావడం కాలని నుండి బయటకు వెళ్లే దారి,నిరుపయోగంగా ఉన్న ౹ాడు కాలని సమస్యల గురించి కాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి నాగిరెడ్డి వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో కాలని వాసులు, కమిటీ సభ్యులు వాకర్ అసోసియేషన్ ,యోగా సభ్యులు, స్తానిక పరిసర ప్రాంతాల్లో ఉన్న మహిళలు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# వరుస ఫ్లాపులతో ముందు జాగ్రత్త

**రెమ్యూనరేషన్ భారీగా తగ్గించుకున్న రవితేజ**





మాస్ మహారాజా రవితేజ గత కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన విజయాన్ని అందుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస హిట్లతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక మార్కెట్‌ను సృష్టించుకున్న రవితేజ, ఇప్పుడు వరుస పరాజయాలతో కెరీర్‌లో వైఫల్య దశను ఎదుర్కొంటున్నారు. ఇటీవల విడుదలైన సినిమాలు ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకటుకోకపోవడంతో, ఆయన తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌తో ప్రేక్షకులను అలరించిన రవితేజ, ఇప్పుడు మార్కెట్ పరిస్థితులను బట్టి తన నిర్ణయాల్లో మార్పులు చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా రెమ్యూనరేషన్ విషయంలో ఆయన తీసుకున్న తాజా నిర్ణయం చిత్రసీమలో హాట్ టాపిక్‌గా మారింది. నిర్మాతలపై అదనపు భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. వరుస డిజాస్టర్ల తర్వాత మార్కెట్‌లో తన స్థాయిని మళ్లీ నిలబెట్టు కోవాలంటే ముందుగా మంచి విజయాన్ని అందుకోవాల్సిన అవసరం ఉందని రవితేజ భావిస్తున్నారట. అందుకే ప్రస్తుతం కథల ఎంపికలో కూడా ఆయన చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' పై ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది.

# కమల్-రజనీ మూవీలో త్రిష

నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆ సినిమాలోనే త్రిష ఓ కథానాయికగా నటించనున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే ఈ కలయిక మరింత ప్రత్యేకం కానుంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన అనంతరం ఇన్‌స్టాలో ఓ పోస్ట్‌ని పంచుకున్నారు త్రిష. ప్రేమ ఎప్పుడూ గట్టిగానే వినిపిస్తుంది... అనే వ్యాఖ్యని జోడిస్తూ, తన ముస్తాబు వెనకున్న తన బృందానికి కృతజ్ఞతలు చెప్పింది.








తమిళనాడులో ఎన్నికల సందడి మొదలు... గత కొన్ని రోజులుగా త్రిష పేరు మార్మోగిపోతోంది. ముఖ్యమంత్రిగా తమిళ సూపర్‌స్టార్ విజయ్ ప్రమాణ స్వీకారోత్సవంలోనూ త్రిష ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తమిళనాడు రాజకీయాల్లోకి ఆమె కూడా ప్రవేశిస్తారన్న ప్రచారం సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. అయితే ఆమె వరుస సినిమాలతో సందడి చేయబోతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టుల విషయంలోనూ ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి చేయనున్న సినిమాలోనూ త్రిష కథానాయికగా నటించనున్నట్టు సమాచారం. నాలుగున్నర దశాబ్దాల తర్వాత రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.

# ఎన్టీఆర్ -నీల్ ప్రాజెక్ట్ మూవీ




## మే 19న అర్ధరాత్రి గ్లింప్స్ విడుదల

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఎన్టీఆర్-నీల్' ప్రాజెక్ట్ నుంచి అదిరిపోయే అప్డేట్ రాబోతోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా కెజిఆఎఫ్, 'సలార్' సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన మాస్ యూనివర్స్‌ను సృష్టించిన ప్రశాంత్ నీల్, ఇప్పుడు తారక్‌ను ఎలా చూపించబోతున్నాడోననే ఆసక్తి అభిమానుల్లో రోజురోజుకీ పెరుగుతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను తారక్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో మే 20న అభిమానులకు భారీ ట్రీట్ ఖాయమని అందరూ భావించారు. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, అభిమానుల ఉత్కంఠను మరింత పెంచేలా మేకర్స్ ఒక రోజు ముందుగానే గ్లింప్స్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన చిన్న చిన్న లీక్స్, సెట్స్ ఫోటోలు అభిమానుల్లో భారీ హైప్ తీసుకొ చ్చాయి. ఇప్పుడు ఫస్ట్ గ్లింప్స్‌తో ప్రశాంత్ నీల్ సృష్టించిన కొత్త ప్రపంచం ఎలా ఉండబోతుందో చూడాలని సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# విడాకుల జాబితాలో మరో నటి

భర్తను అన్ ఫాలో చేసిన మౌనీరాయ్

నటి మౌనీరాయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక వార్త కొన్ని రోజులుగా నెట్టింట వైరల్ అవుతోంది. భర్త సూరజ్ నంబియార్‌తో ఆమె విడిపోతున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలకు బలం చేకూర్చేలా ఇన్‌స్టాగ్రామ్‌లో వీరిద్దరూ ఒకరికొకరు అన్‌ఫాలో చేసుకున్నారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీ రాయ్ తనకు సంబంధించిన విషయాలను పంచుకుంటూ టూర్స్ ఫొటోలను షేర్ చేస్తుంటారు. కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. అలాగే రూమర్స్‌ను ఇద్దరూ ఖండించకపోవడంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. 2022 జనవరిలో తన ప్రియుడు సూరజ్ నంబియార్‌ను మౌనీరాయ్ గోవాలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. మౌనీరాయ్ 'విశ్వంభర'లో ఓ స్పెషల్ సాంగ్ చేసినట్లు సమాచారం. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు మౌనీరాయ్‌తో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు తెలుస్తోంది.



# ప్రేమ, ఆశల కలబోతగా 'రమణి కళ్యాణం' టీజర్!




సహజనటి జయసుధ ముఖ్య అతిథిగా హాజరైన 'రమణి కళ్యాణం' చిత్ర టీజర్ లాంచ్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. సూర్య వశిష్ట, దీప్షిక ప్రధాన పాత్రల్లో విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ ఎమోషనల్ డ్రామాను కైట్స్ క్రియేటివ్స్ బ్యానర్ పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి, శ్రీనాథ్ పసుపులేటి, సంజయ్ వెంపరాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేసిన జయసుధ మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని తాను స్వయంగా చూశానని, ఇది ఒక స్వచ్ఛమైన ఫీల్ గుడ్ మూవీ అని ప్రశంసించారు. ఈ మధ్యకాలంలో చిన్న సినిమాల్లో కూడా అద్భుతమైన కథాబలాలు కనిపిస్తున్నాయని, రమణి కళ్యాణం కూడా ఆ కోవకు చెందినదేనని ఆమె పేర్కొన్నారు.ఆకర్షణగా నిలుస్తాయని, మే 22న విడుదల కానున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు థియేటర్లలో చూసి ఆదరించాలని కోరారు.

# శ్రీనివాస మంగాపురం సెకండ్ సింగిల్ ప్రోమో




మంగళవారం సినిమా హిట్ తరువాత అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తోన్న చిత్రాల్లో శ్రీనివాస మం గాపురం ఒకటి. ఘట్టమనేని వారసుడు జయ కృష్ణ హీరోగా పరిచ యమవుతోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాను వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వినీదత్ సమర్పించడం మరింత బజ్ ని క్రియేట్ చేసింది. తాజాగా శ్రీనివాస మంగాపురం నుంచి సెకండ్ సింగిల్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. మంగా మంగా అంటూ సాగే ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టుకొంటుంది. తిరుపతిలో జరిగే ప్రేమకథగా శ్రీనివాస మంగాపురం తెరకెక్కుతోంది. కొత్తగా తిరుపతి కొచ్చిన కుర్రోళ్ళని బతకనివ్వరా..? అన్నదమ్ములు లేరా మీకు? అంటూ హీరో.. హీరోయిన్ అందాన్ని చూసి మైమరచిపోయి.. ఆమెపై ఉన్న ప్రేమ భావాలను తెలిపుతున్నట్లు లిరిక్స్ వింటుంటే అర్థమవుతోంది.

జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ సాంగ్ కి కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించాడు. ఇక రేవంత్ తన వాయిస్ తో ఈ సాంగ్ ని నెక్ట్స్ లెవెల్ కి తీసుకెళ్లాడు. జయకృష్ణ క్యూట్ స్టెప్స్, మాస్ లుక్, రషా అందం, విజువల్స్ అదిరిపోయాయి. మే 13 న ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.